# MoS inaugurates a philately exhibition on ‘India and the UN: A Postal History’ to mark the 75th UN Day

October 24, 2020

## ఐక్యరాజ్యసమితి 75వ దినోత్సవాన్ని పురస్కరించుకొని ‘భారత్ మరియు యూఎన్: తపాలా చరిత్ర’పై స్టాంపుల సేకరణ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన విదేశీ వ్యవహారాల సహాయ మంత్రి (ఎంఓఎస్)

అక్టోబర్ 24, 2020

ఐక్యరాజ్యసమితి (యూఎన్) 75వ దినోత్సవాన్ని పురస్కరించుకొని, 24 అక్టోబర్ 2020న విదేశీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి గౌరవనీయ శ్రీ వి. మురళీధరన్ ముఖ్య అతిథిగా ప్రసంగించారు అలాగే ‘భారత్ మరియు యూఎన్: తపాలా చరిత్ర’పై స్టాంపుల సేకరణ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. భారత్‌లో యూఎన్ నిర్వహించిన వర్చువల్ కార్యక్రమం సందర్భంగా ఇది జరిగింది.

విదేశీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి గౌరవనీయ శ్రీ వి. మురళీధరన్ మట్లాడుతూ, గత ఏడు దశాబ్దాలుగా ఐక్యరాజ్యసమితి కార్యనిర్వహణలో భారత్ అందించిన బహుముఖ సహకారాన్ని ప్రధానంగా ప్రస్తావించారు. ఐక్యరాజ్యసమితి పట్ల భారత్ నిబద్ధతను పునరుద్ఘాటించారు. 2021-22లో యూఎన్ భద్రతా మండలిలో తన సభ్యత్వ సమయంలో ఐక్యరాజ్యసమితిని సంస్కరించడం అలాగే పునరుత్తేజితం చేయడంలో ఇతర అన్ని దేశాలతో కలిసి పనిచేసేందుకు భారత్ ఎదురుచూస్తోందని ఆయన తెలియజేశారు.

**న్యూఢిల్లీ**
**అక్టోబర్ 24, 2020**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.